అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 228. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ గురువారం.29.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఉపాధ్యాయులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డికి బుధవారం ఆయన లేఖ రాశారు. ఉపాధ్యా యులకు సంబంధించిన 22 సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలి పారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యాశాఖలో కమాండ్ కంట్రోల్ సెంటర్ వ్యవస్థను ఏర్పాటు చేయడాన్ని ఆయన స్వాగతిం చారు. సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని తెలిపారు. నిర్దిష్ట కాలపరి మితిలోగా ఉపాధ్యాయులకు పదోన్నతులు చేపట్టాలని కోరారు. వేసవి కాలం లోనే ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల నిర్వహణకు షెడ్యూల్‌ను విడుదల చేయాలని పేర్కొన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరు ద్ధరించాలని తెలిపారు. మిగిలిపోయిన లాంగ్వేజ్ పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు.

## జూన్ 8న చేపమందు పంపిణీ

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జూన్ 8న చేపమందు పంపిణీ కార్యక్రమం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని హైదరాబాద్ ఇన్‌చార్జి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించా రు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 1.5 లక్షల చేప పిల్లలను సిద్ధం చేసినట్టు ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ అధికారులు తెలిపారు. తాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్, క్యూలైన్లు, ట్రాఫిక్ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. పంపిణీ ప్రదేశంలో వీల్ చైర్లు ఏర్పాటు చేయాలన్నారు. నాలుగు హెల్త్ క్యాంపులు, నాలుగు అంబులెన్సులు ఏర్పాటు చేస్తున్నట్టు వైద్యాధికారులు తెలిపారు. చేప మందు వేసే వాలంటీర్లకు సీపీఆర్ శిక్షణ ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# చదువుతోనే గుర్తింపు దానికి కులం ప్రాతిపదిక కాదు..ఆత్మన్యూనతా భావాన్ని వీడాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ”కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు. మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చింది. దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు ఆత్మన్యూనతా భావాన్ని విడనాడాలి. దానికోసమే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం” అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. దీనికి సీఎం ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు బహుమతులు అందచేశారు. అంతకుముందు అక్కడి ఆర్ట్‌గ్యాలెరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి స్ఫూర్తిని కొనసాగించేందుకు తెలుగు యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టుకున్నామనీ, మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని స్పష్టం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు ఇచ్చారే తప్ప, ఆయా వర్గాల విద్యార్థులకు మంచి చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని చెప్పలేకపోయారని విమర్శించారు.

ప్రశ్నించండి

పదేండ్లు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామనీ, గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు విడుదల చేశామనీ, కేవలం రాజకీయ కుట్రతోనే కోర్టుల్లో కేసులు వేసి వారికి నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని చెప్పారు. ఇలాంటి చర్యల వల్లే కులం సామాజిక సమస్యగా మారుతున్నదని వివరించారు. గత పాలకులు ఎన్నికల్లో ఓడిపోతే, ఆర్నెల్లు తిరగకుండానే వాళ్ల ఇంట్లో ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. అలాంటి వాళ్లు ఎదురైతే ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.




తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్

మొదటి పాతికేండ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే జీవితంలో రాణిస్తారనీ, తప్పుదారి పడితే తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. అలాంటి పరిస్థితులు ఎవరూ తెచ్చుకోవద్దనీ, కష్టపడి, ఆత్మవిశ్వాసంతో రాణించి తల్లిదండ్రులతో పాటు రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. వందేండ్ల ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో వైస్ చాన్సలర్‌గా తొలిసారిగా దళితుడిని నియమించామనీ, విద్యా కమిషన్ చైర్మెన్‌గా ఆకునూరి మురళినీ, అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని తెలిపారు. వీళ్ళందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదనీ, బాగా చదువుకున్నారు కాబట్టే వారికి గుర్తింపు వచ్చిందని విశ్లేషించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందనీ, అన్ని వర్గాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి, రాష్ట్ర, దేశ భవిష్యత్‌లో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మెన్లు, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం



చిట్యాల :అమృత్ తెలంగాణ: తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మార్కెట్ యార్డు లో బుధవారం దుకాణాలను మంత్రి ప్రారంభించా రు. మార్కెట్ చైర్మెన్‌గా నర్రా వినోద ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. చిట్యాలలో మూడు అదనపు అండర్‌పాస్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలో వరి ధాన్యాన్ని ఎక్కువగా కొనుగోలు చేసేంది తెలంగాణ రాష్ట్రం మాత్రమేనన్నారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్య పడొద్దని చెప్పారు. చిట్యాల మండలానికి సంబంధించి 8 గ్రామాలు చౌటుప్పల్ మార్కెట్‌యార్డు పరిధిలో ఉన్నాయని, వాటిని చిట్యాలలో కలపాలని మంత్రికి ఎమ్మెల్యే వీరేశం వినతిపత్రం అందజేశారు. నార్కట్‌పల్లిలో సబ్‌మార్కెట్ యార్డు నిర్మించాలని కోరారు. చిట్యాలలో అదనపు అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ మంత్రికి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్య వినతిపత్రాలు అందజేశారు. చిట్యాల జాతీయ రహదారిపై కొత్తగా నిర్మించే అండర్ పాస్ వే బ్రిడ్జితో పాటు అదనంగా మరో రెండు చోట్ల నిర్మించి రవాణా సౌకర్యాలు మెరుగుపర్చాలని కోరారు. మండలంలో

అర్హులైన వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, పెద్దకాపర్తి చెర్వు నుంచి చిన్న కాపర్తి వరకు పిల్లాయిపల్లి కాల్వ తవ్వే పనులు పొడిగించాలన్నారు. అందుకు స్పందించిన మంత్రి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి అధనపు అండర్ పాస్ వేల నిర్మాణం పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని సీపీఐ(ఎం) నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, అధికారులు, సీపీఐ(ఎం) నాయకులు బొబ్బలి సుధాకర్‌రెడ్డి, రూపని ఇద్దయ్య, బొడ్డు బాబురావు, గాదె ఎల్లేశ్, లోడే విష్ణుమూర్తి, గణేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# 68 మంది ప్రముఖులకు ‘పద్మ’ పురస్కారాల ప్రదానం

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ‘పద్మ’ అవార్డుల రెండో విడత ప్రదానోత్సవం మంగళవారం ఢిల్లీలో ఘనంగా జరిగింది. వివిధ రంగాల్లో సేవలందించిన 68 మందికి ఈ ప్రతిష్టాత్మమైన పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందజేశారు. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జగదీష్ సింగ్ ఖేహర్, నృత్యకారిణి శోభన చంద్రకుమార్, కన్నడ నటుడు అనంత్ నాగ్, కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సోనియా నిత్యానంద్ సహా 68 మంది ప్రముఖులకు రాష్ట్రపతి అవార్డులను ప్రదానం చేశారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, రాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కెఎల్ కృష్ణ రాష్ట్రపతి చేతుల మీదగా అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ పౌర పురస్కారాలు అయిన పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ వార్డుల కోసం 139 మంది ప్రముఖుల పేర్లు ప్రకటించారు. తొలి విడతగా ఏప్రిల్ 28న 71 మందికి అవార్డులు అందజేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, తదితరులు పాల్గొన్నారు.



# జూన్ 2న కవిత కొత్త పార్టీ..!




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. అయితే తాజా పరిణామాలపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. మెదక్ జిల్లా పర్యటనలో ఉన్న రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ దేవుడి పక్కన దెయ్యాలు ఉంటే కవిత 12 ఏళ్లు ఏం చేశారని ప్రశ్నించారు. చీమలు పెట్టిన పుట్టలోకి పాములు వచ్చినట్టుగా 1,200 మంది అమరుల త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర ఫలితాలను ఒక్క కుటుంబం మాత్రమే అందుకుందని విమర్శించారు. పదేళ్ల తర్వాత ఆ కుటుంబానికి ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇతర పార్టీల వైపు చూస్తున్న తరుణంలో వాళ్లలో వాళ్లే ఒక నాటకం ఆడుతున్నట్టుగా కనిపిస్తుందని ఆరోపించారు. తండ్రీ కూతుళ్లకు మధ్యలో మధ్యవర్తులు ఎందుకని రఘునందన్ రావు ప్రశ్నించారు. తండ్రీ కూతుళ్ల మాట్లాడుకునేందుకు ఫోన్‌లు లేవా?, బిడ్డ ఇంటికి వస్తానంటే తండ్రి వద్దంటాడా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇది పూర్తిగా ఫ్యామిలీ డ్రామా అని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీలో నుంచి కవిత బయటకు వెళ్దామని ఫిక్స్ అయిందని%ౌ% సొంత అజెండాతో కొత్త పార్టీ పెట్టుకునేందుకు రెడీ అయినట్టుగా కనిపిస్తుందని అన్నారు. జూన్ 2న కవిత కొత్త పార్టీ పెట్టొచ్చని చెప్పుకొచ్చారు. వైఎస్ షర్మిల తరహాలోనే కవిత కూడా పాదయాత్ర చేసే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ జాగృతి నేతలతో మంగళవారం ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారు. బంజారాహిల్స్‌లోని తన నివాసంలో సింగరేణి ప్రాంత జాగృతి నేతలతో కవిత భేటీ నిర్వహించారు. తాజా పరిణామాలు, జాగృతి తరపున చేపట్టే కార్యక్రమాలపై ఈ సమావేశంలో వారితో ఎమ్మెల్సీ కవిత చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకు వస్తున్న ఊహాగానాలను మరింత బలం చేకూరినట్లయింది. ఆమె త్వరలోనే పార్టీని వీడి కొత్త పార్టీ పెడతారనే ప్రచారం మరింత జోరుగా సాగుతోంది.

# ఎన్‌టీఆర్ నుండి ఎంతో ప్రేరణ పొందాం : ప్రధాని మోడి

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ” మేమంతా ఎన్‌టిఆర్ నుండి ఎంతో ప్రేరణ పొందాం ” అని ప్రధానమంత్రి మోడి పేర్కొన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి.రామారావు 102వ జయంతిని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఆయనకు నివాళి అర్పించారు. సమాజానికి సేవ చేయడానికి, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడానికి ఆయన ఎనలేని కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు, తీసుకున్న నిర్ణయాలు ప్రశంసలు అందుకున్నాయని పేర్కొన్నారు. సినిమా మాధ్యమంగా ఎన్‌టిఆర్ యావత్ సమాజాన్ని చైతన్యవంతులు చేశారని మోడి చెప్పారు. ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే సమాజంలో స్ఫూర్తినింపే సినిమాలు తీశారని అన్నారు. తామందరం ఎన్‌టిఆర్ నుండి ఎంతో ప్రేరణ పొందామని అన్నారు. తన స్నేహితుడు, ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నేతృత్వంలో ఎపిలో అధికారంలో ఉన్న ఎన్‌డిఏ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. ఎన్‌టిఆర్ ఆశయాలను సాధించడానికి, ఆయన దార్శనికతలో ప్రయాణించడానికి నిరంతరాయంగా కృషి చేస్తోందని ప్రధాని మోడి చెప్పారు.



# నోరు జారొద్దు.. ఎంపీలు, ఎమ్మెల్యేలతో వీడియో కాన్ఫరెన్స్‌లో కిషన్‌రెడ్డి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కవిత లేఖ వేడి బీజేపీ పార్టీ నేతలకూ తగిలింది. ఇటు కాళేశ్వరం కమిషన్ విచారణ, అటు కవిత లేఖాస్త్రం రాజకీయ వేడిని పుట్టిస్తున్నాయి. కాళేశ్వరం అంశంలో బీజేపీ ఎంపీ ఈటలకు కమిషన్ నోటీసులు జారీ చేయడం, మరోవైపు కాళేశ్వరంలో అవినీతి జరిగిందనీ, కేసీఆర్ తన పదవులకు రాజీనామా చేయాలని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌రావు మాట్లాడటం చర్చనీయాంశమవుతున్నది. ఇలా మాట్లాడటం వల్ల ఈటలపైనే సొంత పార్టీ నేతలు దాడి చేసినట్టు అవుతుందని జాతీయ నాయకత్వం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఎంపీ డీకే అరుణ ప్రెస్‌మీట్‌లలో కామెంట్లు చేయడం కూడా చర్చనీయాంశమైంది. డీకే అరుణ కేసీఆర్ కుటుంబంపై విమర్శలకే పరిమితం కాకుండా ఒకడుగు ముందుకేసి బీజేపీలో ఆమెను చేర్చుకునే ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది. ఇది కూడా అగ్రనేతలకు గిట్టడం లేదు. ఈ అంశాలపై ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలెవ్వరూ వ్యక్తిగత వ్యాఖ్యలతో పార్టీకి డ్యామేజ్ చేయొద్దంటూ రాష్ట్ర నాయకత్వం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఇష్టానుసారంగా మీడియా ముందుకు రావొద్దనీ, వారు అడిగే ప్రశ్నలకు నోరుజారొద్దని వార్నింగ్ ఇచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. వారిద్దరూ తమ వ్యక్తిగత అభిప్రాయాన్ని పార్టీ కార్యాలయంలో చేశారు కాబట్టి పార్టీ ఎజెండాగానే పరిగణిస్తారనీ, ఇది పార్టీకి నష్టం కలిగించేలా ఉందని హైకమాండ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు వినికిడి. హైకమాండ్ ఆదేశాల మేరకు కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించి ఏం మాట్లాడాలనే దానిపై హితబోధ చేసినట్టు తెలిసింది. పలువురు నేతలు పార్టీ లైన్ దాటి మాట్లాడటంపై అభ్యంతరం వ్యక్తం చేసినట్టు సమాచారం. సొంత ఎజెండాలు పక్కనపెట్టాలని, పార్టీ ఎజెండాను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని నేతలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. సబ్జెక్టు లేకుండా ఇష్టానుసారంగా ప్రెస్‌మీట్‌లు కూడా పెట్టొదని హెచ్చరించినట్టు తెలిసింది. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలనే ఎత్తిచూపుతూ..మోడీ ప్రభుత్వం ఘనతలను చెబుతూ ముందుకెళ్లాలని ఆదేశించినట్టు తెలిసింది. మోడీ పాలన గురించి ప్రజల్లో పాజిటివ్ అంశాలను తీసుకెళ్లేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం జూన్‌లో ప్రత్యేక కార్యక్రమం కూడా తీసుకోబోతున్నట్టు సమాచారం.



# చిన్నారుల అక్రమ రవాణా ముఠా అరెస్ట్

సూర్యాపేట :అమృత్ తెలంగాణ: తల్లిదండ్రుల వేదనను వ్యాపారంగా మార్చి, చిన్నారుల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఠాను సూర్యాపేట పోలీసులు పట్టుకున్నారు. చిన్నారులను అక్రమంగా రవాణా చేసి, విక్రయిస్తున్న ఈ అక్రమ దత్తత ముఠాను పోలీసులు గుర్తించి బుధవారం 13 మందిని అరెస్టు చేశారు. ఈ ముఠా సభ్యులు 28 మంది చిన్నారులను అక్రమంగా రవాణా చేసినట్టు దర్యాప్తులో తేలింది. 10మంది చిన్నారులను పోలీసులు రక్షించి, నల్లగొండలోని బాలల సంక్షేమ కేంద్రానికి అప్పగించారు. ఈ చిన్నారుల్లో ఏడుగురు బాలురు, ముగ్గురు బాలికలు ఉన్నారు. నిందితుల నుంచి 13 మొబైల్ ఫోన్లు, మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మిగతా చిన్నారుల కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి పలు వివరాలను ఎస్పీ నరసింహా జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో వెల్లడించారు. సూర్యాపేటలోని చంద్రన్న కుంట ఎంఎస్.రెడ్డి స్కూల్ వద్ద నివసిస్తున్న నక్క యాదగిరి-ఉమారాణి దంపతులు ఆటోలో గుడ్లు అమ్ముతూ, పిల్లలు లేని తల్లిదండ్రుల గురించి సమాచారం సేకరించేవారు. మగ శిశువు, ఆడ శిశువు కోసం ప్రత్యేకంగా రేట్లు నిర్ణయించి రూ.10 వేల నుంచి 2 లక్షల వరకు బేరం చేసేవారు. ఇతర ప్రాంతాల నుంచి పిల్లలను తీసుకొచ్చి అవసరమైన దంపతులకు విక్రయించేవారు. పిల్లలు లేని వారి బలహీనతను ఆసరాగా చేసుకుని చిన్నారుల జీవితాలతో అక్రమ దత్తత ముఠా చెలగాటం ఆడింది. టేకుమట్లలో అక్రమ దత్తత వ్యవహారంపై వచ్చిన సమాచారంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు విశ్వసనీయ సమాచారం ఆధారంగా బుధవారం ఉదయం యాదగిరి, ఉమారాణిని అరెస్టు చేశారు. మిగతా నిందితులు సూర్యాపేట హైటెక్ బస్టాండ్ వద్ద సమావేశమయ్యారన్న సమాచారం మేరకు అక్కడికి వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులలో నక్కా యాదగిరి, నక్కా ఉమారాణి దంపతులతోపాటు విజయవాడకు చెందిన కోరే నాగేంద్రకుమార్(ప్లంబర్), కోటె రామలక్ష్మి (నర్స్), పిళ్ల పవనీ (వ్యాపారి), గరికముక్క విజయలక్ష్మి (గృహిణి), అముదాలపల్లి సత్యమణి (గృహిణి), హైదరాబాద్/నాగర్‌కర్నూల్‌కు చెందిన ముదావత్ రాజు(డ్రైవర్), హైదరాబాద్‌కు చెందిన నర్స్ ఇథా శోభారాణి, సబవత్ శ్రీనివాస్ (డ్రైవర్), ఎర్పుల సునీత, సిస్టర్, రాజస్థాన్‌లోని ఖాన్ షహీనా, తిరుమలగిరికి చెందిన షహానాను అరెస్టు చేశారు.



## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జీ విఠల్ రెడ్డి,



సీఎం సాయ నిధి చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా బైంసా మే 28 అమృత్ తెలంగాణ దేగం లోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో దేగాం గ్రామానికి చెందిన గంగాధరోల్లా చిన్న పోతన్న కు సుమారు 60000 సీఎం సహాయనిధి చెక్కును అందించడం జరిగింది. చెక్కు మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిలు, రమేష్, నాని, పాల్గొన్నారు

## శుభకార్యల్లో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : అదిలాబాద్ పట్టణంలోని రాజ్ మహల్ ఫంక్షన్ హాల్ లో అంబేద్కర్ నగర్ ఎక్స్ కౌన్సిలర్ రషీద్ రిసెప్షన్ పార్టీలో పాల్గొని అభినందనలు తెలిపిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి వారితో పాటు, మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ రహీం ఖాన్, ఎక్స్ టౌన్ ప్రెసిడెంట్ వసీం ఖాన్,సీనియర్ నాయకులు నలిమెల నవీన్ రెడ్డి,ఫిరోజ్ ఖాన్, కొరాటి ప్రభాకర్, అలీమ్ తదితరులు పాల్గొన్నారు

## సనాతన హిందూ ధర్మంలో మహిళలను నారీ శక్తిగా పూజించారని మఠాధిపతి యోగానంద సరస్వతి అన్నారు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ సనాతన హిందూ ధర్మంలో మహిళలను నారీ శక్తిగా పూజించారని మఠాధిపతి యోగానంద సరస్వతి అన్నారు. అటువంటి చరిత్రను ప్రస్తుత తరం తెలుసుకోవడంతో పాటు భావి తరాలకు తెలియజేయాలన్నారు రాణి అహిల్యా బాయి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆమె జీవిత చరిత్రపై ముద్రించిన పుస్తకాలను బీజేపీ నాయకురాలు జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లో పంపిణీ చేశారు. రాణి అహిల్యా బాయి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు కార్యక్రమంలో నాయకులు అనిత ప్రపోల్వజే. తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ ను అభినందిచిన మంత్రి



ముధోల్ :అమృత్ తెలంగాణ: గ్రామపంచాయతీ భవనం విశాలమైన స్థలంలో ప్రభుత్వం నిధులతో సకాలంలో నిర్మించినందుకు మాజీ సర్పంచ్ రాంరెడ్డి ని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అభినందించారు. ముధోల్ మండలంలోని బ్రహ్మంన్ గాం గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనం ను మంత్రి మంగళవారం ప్రారంబించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే విఠల్ రేడ్డి మాజీ సర్పంచ్ రాంరెడ్డి ని పరిచయం చేశారు. సర్పంచ్ పదవి అయిపోయినప్పటికి పంచాయతీ కార్యాలయం నిర్మించారని చెప్పారు. దీంతో మాజీ సర్పంచ్ ను మంత్రి అబినందించారు.

## బ్రిడ్జి లికూల్చివేతపై విచారణ జరిపించాలి.జిల్లా కలెక్టర్ ను కలిసిన మాజీమంత్రి జోగు రామన్న



జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : లాండ్డే దత్తు మృతికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని మాజీ మంత్రి జోగు రామన్న జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.. జిల్లాలో కురుస్తున్న వర్షాలతో తర్ణం బ్రిడ్జ్ వద్ద వాగు పొంగిపొర్లుతున్న సదరు కాంట్రాక్టు సిబ్బందితో పాటు ప్రభుత్వ యంత్రాంగం బ్రిడ్జి వద్ద ఎలాంటి హెచ్చరికలు జారీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి,లాండే దత్తు మృతికి కారకులయ్యారని జోగు రామన్న అన్నరు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని 25 లక్షల ఆర్థిక సాయంతో పాటు ప్రభుత్వ ఉ ద్యోగం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షను కలిసి వినతి పత్రం అందజేశారు.. ఇదివరకు కాలినడక ప్రయాణంతో ద్విచక్ర వాహనాలు నడిచేందుకు వీలుగా ఉన్న బ్రిడ్జును కాంట్రాక్టర్ కూల్చి వేయడం సమంజసం కాదని తెలిపారు. బ్రిడ్జ్ కూల్ కూల్చివేతపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జోగురామన్న కోరారు.. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి బాధ్యులపై చర్యలు చేపడతామన్నారు.

## భూ సర్వేలో సర్వేయర్లది కీలకమైన పాత్ర - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : భూ సర్వేల నిర్వహణలో సర్వేయర్లది ముఖ్యమైన పాత్ర అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్లో సర్వే కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందని అన్నారు. ఈ చట్టాన్ని అనుసరించి భూ సమస్యలను సర్వేయర్లు పరిష్కరించాలి అన్నారు. శిక్షణ కాలంలో అధికారుల నుంచి అన్ని విషయాలను సమగ్రంగా తెలుసుకొని క్షేత్రస్థాయిలో భూ సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కాగా జిల్లాలో 113 మంది లైసెన్స్ సర్వేయర్లకు 50 రోజులపాటు ఉదయం, సాయంత్రం రెండు పూటలా శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వేయర్ సుదర్శన్, లైసెన్స్ సర్వేయర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యుగపురుషుడు ఎన్టీఆర్



జన్నారం :అమృత్ తెలంగాణ: యుగపురుషుడు, కారణ జన్ముడు వంటి పదాలు చాలా బరువైనవి. అవి ఓ వ్యక్తికి అతికినట్లుగా సరిపోవడం స్వర్గీయ ఎన్టీఆర్ కు మాత్రమే చెల్లిందని తెలుగుదేశం పార్టీ జన్నారం మండల అధ్యక్షుడు ఉప్పుల విజయ్ పార్లమెంటు నియోజకవర్గ నాయకులు పులి శెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా జన్నారం మండల కేంద్రంలోని బస్టాండ్ ముందు తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి అతని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. సందర్భంగా వారు మాట్లాడుతూ.. నటుడిగా, రాజకీయ నాయకుడిగా అత్యంత విజయవంతమైన ప్రస్థానం ఆయనదన్నారు. ఒకానొక సమయంలో అభిమానులు ఆయన్ను దైవ స్వరూపుడిగా కొలిచారంటే అతిశయోక్తి కాదు. నటనలో శిఖరాల్ని అధిరోహించిన ఎన్టీఆర్, 9 నెలల్లోనే టీడీపి ని అధికారంలోకి తీసుకొచ్చి రాజకీయాల్లోనూ లెజెండ్గా నిలిచారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల కోసం పార్టీ పెట్టి అహర్నిశలు వారి అభివృద్ధి కోసం కృషి చేసిన మహా నాయకుడు అన్నారు. అలాంటి మహానాయకుని స్మరించుకోవడం ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, గొల్లపల్లి ప్రసాద్ పట్టణ అధ్యక్షులు ముత్యం పెళ్లి నవీన్ ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి హరీష్ స్వరాజ్ నాయక్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతులను నట్టేట ముంచింది: బీఆర్ఎస్ నాయకులు

రామారెడ్డి :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులను నట్టేట ముంచిందని బుధవారం బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సలావత్ బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథి రెడ్డి మాట్లాడుతూ మండలంలో 17 వేల ఎకరాల్లో వరి రైతులు సాగు చేస్తారని, రసాయన ఎరువు ల వాడకాన్ని తగ్గిస్తూ, రైతులు సేంద్రియ ఎరువుల వైపు మొగ్గు చూపుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సమయానికి,తగినన్ని పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను సరిపడా చేయక ఇబ్బంది పెడుతుందని అన్నారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం సబ్సిడీపై రు 844 కు దాదాపు 1500 బ్యాగుల జిలుగు, 350 బ్యాగుల జనము విత్తనాలను సరపర చేసేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై ముసలి కన్నీరు కాలుస్తూ 200 బ్యాగులు మాత్రమే సరఫరా చేసి, సబ్సిడీని ఎత్తివేసి రూ 2138లకు రైతులకు అందించడం దారుణమని మండిపడ్డారు. వేకువజామునే చెప్పుల లైను పెట్టి 500 మంది రైతులు లైన్లో ఉంటే, 200 మంది రైతులకు మాత్రమే పచ్చి రొట్ట విత్తనాలను అందించటం దారుణమని, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి మండలానికి అవసరపడే పచ్చిరొట్ట విత్తనాలను సరైన సమయానికి సరఫరా చేసి రైతులకు అందించాలని డిమాండ్ చేశారు.

## నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడమే రాజీవ్ యువ వికాసం పథకం లక్ష్యం: -రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : రాజీవ్ యువ వికాసం పథకం ద్వార నిరుద్యోగ యువతకు పుష్కలమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సాయంత్రం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ శ్రీధర్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, జూన్ 2 వ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తామని అన్నారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగులందరూ స్వశక్తితో ఎదుగుతారని తెలిపారు. ఈ పథకం ద్వారా బడుగు బలహీన వర్గాల వారికి ఎంతగానో లాభం చేకూరుతుందని అన్నారు. సుదీర్ఘ కసరత్తు తర్వాత ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. మొక్కుబడిగా పథకాన్ని అమలు చేయడమే కాకుండా, రానున్న రోజుల్లో లబ్ధిదారుల ఎదుగుదలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. దాదాపు 5 లక్షల మంది యువతకు లబ్ధి చేకూరేలా 8 వేల కోట్ల రూపాయలను ఈ పథకానికి వెచ్చించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ పథకం ద్వారా లబ్ధి పొంది వ్యాపారాలు చేస్తున్న వారికి ఇబ్బందులు కలిగితే అధికారులు చొరవ తీసుకొని వారి ఇబ్బందులను తొలగించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసేందుకు తగు చర్యలు చేపట్టాలని అన్నారు.

లబ్ధిదారుల గుర్తింపుకు సంబంధించిన వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పి సీఈవో గోవింద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, మైనార్టీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, ఎల్డిఎం రామ్ గోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లలో ధర్మసేవ ట్రస్ట్ నిర్వహిస్తున్న ధీర వెల్నెస్ కార్యక్రమం అభినందనీయమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కస్తూర్బా బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారులు





జిల్లా పాలనాధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ధర్మసేవ ట్రస్ట్ జిల్లాలోని ఆరు కేజీబీవీ లలో నిర్వహించిన ధీర వెల్నెస్ కార్యక్రమాల మీద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధర్మసేవ ట్రస్టు ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఫిబ్రవరి 25 నుంచి ఏప్రిల్ 1 వరకు జిల్లాలోని 6 కేజీబీవీ విద్యాసంస్థల్లో విద్యార్థుల నైపుణ్యాలు పెంచేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ వెల్నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యోగ, నీతి కథలు , ఆటలు, ఆర్ట్ అండ్ డ్రాయింగ్ ఆన్ లైన్ పోర్టల్ ద్వారా బాలికల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం జరిగింది అన్నారు. జూన్ 26 రోజున ఇంటర్నేషనల్ డే డ్రగ్ అబ్యూస్ డే సందర్భంగా జిల్లాలోని డిగ్రీ కళాశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలో, అన్ని ఉన్నత పాఠశాలలో ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్ద మొత్తంలో ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే నిర్మల్ జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి, 'డ్రగ్ ఫ్రీ నిర్మల్' గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని కళా జాతర బృందాలు గ్రామాలలో మత్తుపదార్థాల నిర్మూలనపై, మాదకద్రవ్యాల ద్వారా కలిగే అనర్థాలపై విశేష అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ధర్మసేవ ట్రస్ట్ ఈ అందించిన పరిజ్ఞానం భవిష్యత్తులో విద్యార్థుల ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్ చార్జి విద్యాశాఖ అధికారి ఎం. పరమేశ్వర్, సమన్వయకర్త జి. లింబాద్రి, ధర్మసేవ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ నిశాంత్ రెడ్డి, ధర్మసేవ ధీర ప్రోగ్రాం నిర్మల్ కోఆర్డినేటర్ ఎస్. స్రవంతి, డిసిఓ గీత , ఏసిఎంఓ శివాజీ, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వేడుకలా ధ్వజస్తంభ ప్రతిష్టాపన ఉత్సవాలు

పెద్దవూర : అమృత్ తెలంగాణ: నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం లింగంపల్లి గ్రామం లో బుధవారం శ్రీ సీతారామస్వామీ నూతన ఆలయం లో గ్రామస్తులు వేడుకలా ధ్వజస్థంభ ప్రతిష్ట ఉత్సవాలు వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య భక్తిజన సందోహంలో, ఆలయ ఉత్సవ కమిటీ వేడుకలా ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో గణపతి పూజ, ప్రత్యేక హెూమం, అభిషేకాలు నిర్వహించి భక్తులు సందడి చేశారు. గ్రామంలోని చిన్న,పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతిష్ట కార్యక్రమానికి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాలను తిలకించుటకు అనుముల, పెద్దవూర మండలాల నుండి భక్తులు భారీగా తరలి వచ్చారు. 05 గురు వేద పండితులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.


నాగార్జున సాగర్ నియోజకవర్గం పేదల పెన్నిది బుసిరెడ్డి పౌండేషన్ ఛైర్మెన్ బుసిరెడ్డి పాండన్నా ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నిజామాబాద్ :అమృత్ తెలంగాణ: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాధాకృష్ణ విద్యాలయం (ఆర్యసమాజ్) 2007-08 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం నిర్వహించారు. 18 ఏండ్ల తర్వాత ఒక్కచోట చేరి తమ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. తమకు పాఠాలు బోధించిన గురువులకు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఉ పాధ్యాయులు మాట్లాడుతూ మనం ఈ స్థాయి లో ఇలా ఉన్నామంటే అందుకు తల్లిదండ్రులు, గురువులు కారణమని అన్నారు. మనం ఎంత ఎదిగినా మనల్ని కనిపెంచిన తల్లిదండ్రులను మరవద్దని అన్నారు. చిన్నప్పుడు నేర్చుకున్న క్రమశిక్షణ ను పిల్లలకు నేర్పించాలని, ఫోన్ లకు దూరంగా ఉంచాలని సూచించారు. జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు. అంతకుముందు పూర్వ విద్యార్థులు తమను పరిచయం చేసుకొని ఆనాడు చేసిన అల్లరి పనులను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం గ్రూప్ ఫోటో దిగి తమ గుర్తులను మరింత పదిలపరచుకున్నారు.

## కాంగ్రెస్ యువ నాయకుడు మృతి ఆర్థిక సహాయం



భిక్కనూర్ :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు అశోక్ క్యాన్సర్ తో పోరాడుతూ బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ ఆలీ ఆదేశాల మేరకు తక్షణ సహాయార్థం 25 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. అశోక్ కుటుంబాన్ని కాంగ్రెన్ పార్టీ ఆదుకుంటుందని తెలిపారు.

# జిల్లాలో వర్షాల దృష్ట్యా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

నకిలీ విత్తనాలు, నకిలీ లూజ్ విత్తనాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి.

బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి.

అక్రమ రిజిస్ట్రేషన్లు,అధిక వడ్డీ వ్యాపారులు, అమాయకులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు.

జిల్లాలో గంజాయి,గుడుంబా, గంబ్లింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలి.

జిల్లాలో బ్లూ కోర్టు, డయల్ 100 సిబ్బంది ప్రతి గ్రామీణ సందర్శిస్తూ పోలీస్ మీకోసం కార్యక్రమాలు నిర్వహించాలి.

విలేజ్ పోలీస్ ఆఫీసర్ అవసరాన్ని ప్రజలకు తెలియజేసే చైతన్యపరచాలి.

ప్రతిభ కనపరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రం అందజేసి అభినందన.

ఉట్నూర్ సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.






జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో గత నెలలో జరిగిన నేరాలపై మరియు గతంలో జరిగిన కేసుల వివరాలు వాటి పురోగతిని తెలుసుకునేందుకు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు గల సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి అధ్యక్షతన ఉట్నూర్ సబ్ డివిజనల్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్నూర్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రానున్నది వర్షాకాలం ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్క సిబ్బంది అప్రమత్తమై పోలీస్ స్టేషన్ నందు ఉండాలని సూచించారు. వాహనాలలో అత్యవసర సామాగ్రిని కలిగి ఉండాలని, వాగులు వంకలు బ్రిడ్జిలను దాటి ప్రవహిస్తున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా రైతులు మోసపోకుండా నకిలీ విత్తనాలను చలామణిలో లేకుండా కఠినమైన చర్యలను తీసుకోవాలని తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలను గుర్తింపు పొందిన దుకాణ యజమానుల వద్ద పొందాలని ప్యాకెట్లపై సరైన లేబుల్, విత్తనం యొక్క తయారీ తేదీ, ఎక్స్పైరీ తేదీ పూర్తి వివరాలను కలిగి ఉండి దుకాణ యజమాని వద్ద బిల్లు గ్రహించాలని సూచించారు. రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ పశువుల రవాణా జరగకుండా చూడాలని ఏర్పాటు చేసిన చెక్ పోస్టను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు. డయల్ 100, బ్లూ కోర్ట్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ పోలీసు మీకోసం కార్యక్రమాలను నిర్వహిస్తూ విలేజ్ పోలీస్ ఆఫీసర్ యొక్క ఆవశ్యకత పై వివరణ ఇవ్వాలి ఎలాంటి సమాచారమైనా డయల్ 100 లేదా విపిఓ కు సంప్రదించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ యొక్క నంబరు, సంబంధిత ఎస్సై సీఐ నెంబర్లను గోడలపై చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. డాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, ప్రతి ధాబాలు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. రానున్న లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా మండలాల పరిధిలో గంజాయి సాగు వాడకం వర్తకం లాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మండలాల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు గ్యాంబ్లింగ్ గుడుంబా లాంటివి జరగకుండా గస్తీ నిర్వహించాలని సూచించారు. సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి రికార్డు మైంటెనెన్స్, స్టేషన్ రైటర్స్, క్రైమ్ రైటర్స్ లలో మరింత నైపుణ్యం పెంపొందించే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. అమాయక ప్రజలను మోసం చేసి రిజిస్ట్రేషన్లు చేసుకునే వారిపై, అధిక వడ్డీలు వసూలు చేసి ప్రజల రక్తాన్ని పిండే వడ్డీ వ్యాపారస్తులపై, డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసి మోసం చేసి స్థలాలను కబ్జా చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేర సమీక్ష సమావేశంలో గత నెలలో జరిగిన మోసాలు నేరాలపై సిబ్బందిని అడిగి తెలుసుకుని కేసుల నమోదు, దర్యాప్తు, పరిశోధనపై సూచనలు చేశారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తులను పూర్తి చేసి కోర్టు నందు చార్జి సీటు దాఖలు చేయాలని సూచించారు. వర్టికల్స్ ల పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నవీకరిస్తూ ఉండాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి తో వారాంతంలో సమీక్ష సమావేశం నిర్వహించి కోర్టులో జరిగే ప్రతి అంశాన్ని తెలుసుకొని బాధితులకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న నాన్బెలబుల్ వారింట్లోను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్, సిఐలు రహీం పాషా, జి మొగిలి,బి రాజు, పండే రావు, గుణవంత్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ఓటును సబ్ డివిజన్ ఎస్ఐలు, ఐటి కోర్, డి సి ఆర్ బి, కమ్యూనికేషన్, పిసిఆర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలు అభివృద్ధి, సంక్షేమ పథకాల పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులందరికీ ఆయా పథకాలను లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జిల్లా పాలనాధికారి రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి బుధవారం 4 ఎజెండా అంశాల పై వరిదాన్య కోనుగోలు, ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, వ్యవసాయం, మాన్ సూన్ పై మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు, అన్ని మండలాల సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖకు సంబంధించి జిల్లా , మండల టాస్కఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, వ్యవసాయ శాఖ, రెవెన్యు శాఖల సమన్వయంతో పనిచేయాలని, చెక్ పోస్ట్, బస్, రైళ్యే స్టేషన్ లో నకిలీ విత్తనాల పై నిఘా ఉంచాలని, అలాగే గ్రామాల్లో కచ్చా రోడ్లు, మహారాష్ట్ర బార్డర్, తదితర దారుల్లో నిషేధిత విత్తనాలు తీసుకురావడానికి ప్రయత్నిస్తారని, అందుకు జీపీ లెవెల్లో AEO, పంచాయితి సెక్రటరి, గ్రామ పోలీస్ ప్రత్యేక నిఘా ఉంచి పర్యవేక్షించాలని అన్నారు. జొన్న కోనుగోలు, వరి తొందరగా ఈ నెల 31 లోగా పూర్తి చేయాలని, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ప్రోగ్రాం గ్రామాల్లో చేయాలని అన్నారు. వైద్యశాఖ ద్వారా భారీ వర్షాల కారణంగా అత్యవసర పరిస్థితుల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా కేంద్రం లో కంట్రోల్ రూమ్ నెంబర్ 7670904306 నెంబర్ కి కాల్ చేయాలన్నారు. ప్రతి PHC లలో 24/7 విధులు నిర్వహించాలని, వర్షాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధుల పై ప్రత్యేక దృష్టి సారించాలని, మారుమూల ప్రాంతం లో గర్భిణీలకు సంబంధించి అన్ని మౌలిక వసతులు కల్పించాలని , కటాఫ్ గ్రామాలను గుర్తించి ముందుగానే మూడు నెలలకు సరిపడ సరుకులను అందించాలని, అలాగే వాగులు, వంకలు వంతెనలు పై వరదలు పొంగిపొర్లి జనావాసులకు ఇబ్బంది తలెత్తే గ్రామాలను ముందుగా గుర్తించి వారిని వేరే ప్రదేశాలకు తరలించాలని అన్నారు. Rws ద్వారా అన్ని ట్యాంకులను శుభ్రపరచాలని, బ్లీచింగ్ పౌడర్ వేయాలని, క్లోరినేషన్ తప్పకుండా చేయలని ఆదేశించారు. ఎక్కడైనా పైప్ లైన్, ఓపెన్ వెల్, బోరుబావులు లీకేజీ ఉంటే వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వర్షాల వలన నీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. పంచాయితి శాఖ ద్వారా శానిటేషన్ చేయాలని , ఎక్కడ కూడా నీరు నిల్వ లేకుండా చూడాలని, ఆయిల్ బాల్స్, లార్వా లాంటి తదితర అందుబాటులో ఉంచాలని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పక్కగా అమలు చేయాలని, మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీని వేయాలని, మేస్త్రి చార్జీలు, క్రషర్ స్టోన్, ఇసుక, ఇటుక ధరల నిర్ణయానికి ఈ కమిటీలు పనిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా ఇస్తున్నామని , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రతి ఒక్కరికి ఇది అందుబాటులో ఉండేలా చూడాలని, ఇసుకను ఇతర అవసరాలకు వినియోగిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. సెంట్రింగ్ యూనిట్లకు ,ఇటుక యూనిట్లకు రుణాలు ఇప్పించాలని, ఇందిరమ్మ ఇండ్ల సమాచారాన్ని ఎప్పటికప్పుడు యాప్ లో అప్డేట్ చేయాలని, తక్కువ ఖర్చుతో నూతన సాంకేతికతను వినియోగించి ఇందిరమ్మ ఇండ్లు పూర్తిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల వివరాలు

ఇందిరమ్మ ఇల్లు రిపోర్ట్

ఎంపీడీఓ లు సమర్పించినవి 8949,

మొదటి విడతలో కలెక్టర్ ఆమోదం పొందినవి 2132,

రెండవ విడతలో కలెక్టర్ ఆమోదం పొందినవి 4878,

మొత్తం కలెక్టర్ ఆమోదం పొందినవి 7010,

ఉత్తర్వులు జనరేట్ చేయబడినవి 7009

ఈ గుగుల్ మీట్ లో సంబంధిత అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# హన్మాపురంలో దళితులకు పట్టా దారు పాసుబుక్కులు ఇవ్వాలి

భువనగిరి :అమృత్ తెలంగాణ: భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లోని 15 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకుంటున్న14 దళిత (మాదిగ) కుటుంబాలకు వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టాదారు పాసుబుక్కుల సాధన కమిటి ఆధ్వర్యంలో భువనగిరి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసిన అనంతరం తహశీల్దార్ యన్ అంజిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ భువనగిరి మండల పరిధిలోని హన్మామాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లోని 15 ఎకరాల 12 గుంటల భూమిని గత 60, 70 సంవత్సరాలుగా 14 దళిత కుటుంబాలు ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకొని బతుకు తున్నారని అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు అనేకమార్లు ప్రభుత్వ అధికారులకు, స్థానిక శాసనసభ్యులకు, మంత్రులకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని, సేద్యం చేసుకున్నట్లు రికార్డులో పేర్లు నమోదు చేయాలని దరఖాస్తులు పెట్టుకొని ఆఫీసులో చుట్టూ తిరుగుతున్నా నేటికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఆ భూమిని చదును చేయడానికి వేలాది రూపాలు ఖర్చు చేశారని, బాయి తవ్వి వ్యవసాయం కూడా చేశారని అన్నారు. ఇప్పటికి ప్రతి సంవత్సరం పత్తి, కంది, పెసర్లు, జొన్న, సజ్జలు, ఉలవలు పండిస్తున్నారని అన్నారు.

# వన మహోత్సవం కార్యక్రమం శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి వన మహోత్సవం 2025 సీజన్ లో ప్లానింగ్ ఇందిర సౌర గిరి జల వికాసం పిఎం జన్ మన్ , DA JGUA ల పై బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, DFO ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ తో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని 2025 జూన్ మొదటి వారంలో ప్రచార రీతిలో సామూహిక చెట్ల పెంపకం చేపట్టాలని, కార్యక్రమం, ముఖ్యంగా పాఠశాలలు , కళాశాలలు, ఇతర సంస్థలు, ప్రజా ప్రతినిధులు, NGO లు మరియు పౌర సమాజ సంస్థలు మొదలైన వారి భాగస్వామ్యంతో అందరూ ఇందులో పాల్గొనాలని అన్నారు. జిల్లాలోని అన్ని మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి, ఆ ప్రదేశాలు TGFMIS వెబ్సైట్ లో జియో–కోఆర్డినేట్ లతో నమోదు చేయాలని అన్నారు.మంచి మనుగడను నిర్ధారించడానికి నర్సరీలలో సరైన విభజన తర్వాత, మంచి నాణ్యత గల మొలకలను నాటడానికి సిద్ధంగా ఉంచాలని , ఫలాలు కాసే జాతుల పెంపకంపై దృష్టి పెట్టాలన్నారు.జిల్లాల్లోని అన్ని అనువైన ఖాళీ స్థలాలలో మొక్కలు నాటడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని, అవసరమైన చోట నీరు పట్టడం, కాపలా పెట్టడానికి సరైన ఏర్పాట్లు చేయలని, వ్యవసాయ అడవుల పెంపకాన్ని,. గట్ల దగ్గర మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలని, వ్యవసాయ అటవీ , నేల ఆరోగ్యం యొక్క ప్రయోజనాల గురించి వ్యవసాయ విస్తరణ అధికారుల నుండి గ్రామస్తులకు ప్రచారం. ఏడాది పొడవునా బండ్ ప్లాంటేషన్ ప్రోత్సహించాలని తెలిపారు. ముందుగా నాటిన తోటల నిర్వహణ, వన మహోత్సవాన్ని ప్రోత్సహించడానికి మంచి తోటల పెంపకంతో ఫోటోను తీసుకోవాలని,జాతీయ వెదురు మిషన్ ను వెదురు పై వెదురు తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలని, SCT, CCT ఇతర SMC నిర్మాణాలపై పొదలు మూలికల పెంపకం పర్యావరణ శాస్త్రానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. మున్సిపల్ ఏరియాలో ప్రతి ఇంటికి 5 మొక్కలను అందజేయాలని, వాల్టా నియమాన్ని పాటించాలన్నారు. మున్సిపల్ ప్రాంతంలోని రోడ్లపై, ముఖ్యంగా రోడ్లపై ఉన్న దుకాణాలు/ఇళ్ల ముందు ఉన్న 3 ప్లాంట్లను నాటడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా స్థాయిలో ప్రభావవంతమైన సమీక్ష, నిరంతర పర్యవేక్షణ చాలా అవసరం అని తదనుగుణంగా, అవసరమైన చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. వన మహోత్సవ వేడుకల కాలంలో పూర్తయిన , పూర్తిగా సిద్ధంగా ఉన్న హరిత ఆస్తులను గుర్తించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలన్నారు. వనమహోత్సవం సమయంలో మొక్కలు నాటడం ద్వారా సాధించిన విజయాన్ని TGFMIS లో అప్లోడ్ చేయాలని, ఈ విషయంలో ఏవైనా సమస్యలకు సంబంధిత జిల్లా అటవీ అధికారులు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాకు కావలసిన మొక్కలను అందుబాటులో ఉంచాలని , ఆయా శాఖలకు సంబంధించి మొక్కల లక్ష్యాలను సాధించాలని, అవసరమైన ఈత, ఖర్జూర, ఇప్పా, తదితర మొక్కలు నర్సరీల్లో కావలసిన మొక్కలను అందుబాటులో ఉంచాలని drdo ను ఆదేశించారు. అనంతరం ఇందిరా సౌర గిరి జల వికాసం, పిఎం జన్ మన్, JGUA ల పై సమీక్షించారు. ఈ సమావేశం లో rdo వినోద్ కుమార్, ఆయా శాఖలకు సంబంధించి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి పైలెట్ ప్రాజెక్టు గా ఎంపికైన భోరజ్ మండలం ను బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో భూ భారతి లో దరఖాస్తుల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా వచ్చిన మొత్తం దరఖాస్తులు 1067 దరఖాస్తులను పరిశీలించడం జరిగిందనీ, భూ భారతి వచ్చిన 142 దరఖాస్తులు తిరస్కరించబడినవని, . ఇందులో 494 దరఖాస్తులు అమోదించబడినవి. 249 దరఖస్తులకు నోటిసు జరీ చెయ్యడం 2018. వ సంవత్సరం లో ఏటువంటి రుసుము కట్టకుండా 64 దరఖస్తు form of Cult క్రింద వేసుకోవడం జరిగినదని తెలిపారు. ఈ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందనీ, సంభందిత వారికి నోటి ద్వారా తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, rdo వినోద్ కుమార్, తహసీల్దార్లు రాజేశ్వరి, నలంద ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత నేరాల నియంత్రణకే 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం








అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశాలతో అదనపు ఎస్పి ఉపేందర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ రోజు దస్తూరాబాద్ మండలం అకొండపేట గ్రామంలో తెల్లవారుజామున ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ ఆధ్వర్యంలో సర్కిల్ అధికారులు సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి గ్రామం లో తనిఖీ లు నిర్వహించి తగిన ధ్రువ పత్రాలు లేని 61 ద్విచక్ర వాహనాలను మరియు 1 త్రిచక్ర మరియు ఒక కారు వాహనాలను సీజ్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.... జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్మల్ పోలీసు.. మీ పోలీస్... లో భాగంగా మీ గ్రామం లో ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన లేదా రవాణా చేసిన మాకు 8712659599 కి సమాచారము ఇవ్వాలని , అట్టివారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని సూచించారు. ప్రజలు పాత వాహనాలు కొనేటప్పుడు వారి డాక్యుమెంట్స్ పరిశీలించి అమ్మేవారీ పేరుమీదే వాహనం ఉందా లేదా చూసుకోవాలి, మధ్యవర్తుల ద్వారా వాహనాలు కొంటే వెంటనే పాత ఓనర్ చేత కొన్నవారు వారిపేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దొంగ వాహనాలు అమ్ముతున్నారని తెలిసిన యెడల వెంటనే వారి వివరాలు మరియు వాహన వివరాలు దగ్గరలోని పోలీసులకు తెలపాలి. రైతులకు సూచనలు ఇస్తూ డీలర్ల వద్ద, గుర్తింపు పొందిన దుకాణాల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసే ముందు విత్తన ప్యాకెట్లపై సరైన లేబుల్, ఎక్స్పైరీ డేట్, తయారీ డేట్ ఉంటాయని అదేవిధంగా వ్యాపారి వద్ద నుండి బిల్లును తీసుకోవాల్సిందిగా సూచించారు. రైతులెవ్వరు కూడా లూస్ విత్తనాలను కొనకుండా ఉండాలని తెలిపారు. ఎలాంటి అనుమానం ఉన్న జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి వివరాలు వెంటనే పోలీసు వారికి ఇవ్వాలి, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇట్టి ప్రోగ్రాం లో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్, దస్తూరాబాద్ ఎస్ఐ సాయి కుమార్, కడెం ఎస్ఐ కృష్ణ సాగర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వార్షిక ఋణ ప్రణాళిక 2025-26 ఆవిష్కరణ.



భువనగిరి : అమృత్ తెలంగాణ:యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించిన 2025-26 ఆర్థిక సంవత్సరపు వార్షిక ఋణ ప్రణాళిక ను జిల్లా కలెక్టర్ హనుమంతరావు జిల్లా కలెక్టరేట్ లో జరిగిన బ్యాంకర్ల సమావేశంలో అధికారికంగా ఆవిష్కరించారు. ఈ ప్రణాళికకు రూ.6,660.15 కోట్ల అంచనాతో రూపకల్పన చేయబడిందన్నారు. ఈ మొత్తంలో రూ.5,334.80 కోట్లు (80.10%) ప్రాధాన్యత రంగాలకు కేటాయించగా, రూ.1,325.35 కోట్లు అప్రాధాన్యత రంగాలకు కేటాయించబడింది.

ప్రాధాన్యత రంగాల వారీగా కేటాయింపులు:

వ్యవసాయ రంగానికి: ?4,284.41 కోట్లు (మొత్తం ప్రణాళికలో 64.31%)

పంట రుణాలు: ?2,391.28 కోట్లు

వ్యవసాయ టర్మ్ లోన్లు: ?1,599.67 కోట్లు

సూక్ష్మ, చిన్న / మధ్య తరహా పరిశ్రమలు ?902.67 కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగాలు: ?147.72 కోట్లు , ఈ ప్రణాళిక ముఖ్యంగా వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం, సూక్ష్మ పరిశ్రమల వృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వంటి లక్ష్యాలతో రూపొందించబడిందనారు. గత ఏడాది ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. 2024 / 25 సంవత్సరానికి సంబంధించిన వార్షిక క్రెడిట్ ప్రణాళిక అమలు పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ గారు, బ్యాంకుల పనితీరును సమీక్షించారు. డిఆర్డిఏ సేర్ప్ ద్వారా స్వయం సహాయ సంఘాల కు రూ.651.36 కోట్ల రుణాలు మంజూరవగా, లక్ష్యం రూ.614.31 కోట్లు ఉండడంతో 106.03% సాధన నమోదైందనారు. రాజీవ్ యువ వికాసం పథకం అమలులో బ్యాంకుల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు.రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి బ్యాంకర్ల ద్వారా దరఖాస్తుల వరిఫికేషన్ పూర్తయిన అనంతరం, ఎంపికైన లబ్ధిదారుల జాబితా బ్యాంకులకు వచ్చిన వెంటనే ఏలాంటి ఆలస్యం లేకుండా యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఖరీఫ్ పంటల సాగు ప్రారంభంకానున్న నేపథ్యంలో, రైతులకు పంట రుణాలు సమయానికి అందించాలని జిల్లా కలెక్టర్ అన్ని బ్యాంకులను ఆదేశించారు.జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కోసం కాస్మెటిక్ చార్జీలు నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేయడానికి బ్యాంక్ శాఖలు విద్యార్థులకు బ్యాంక్ ఖాతాలు తెరవాలని, డెబిట్ కార్డులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య,జిల్లా పరిశ్రమల శాఖ జీఎం రవీందర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివరామకృష్ణ ,ఆర్బీఐ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య,నాబార్డ్ ఏజీఎం వినయ్ కుమార్ , ప్రభుత్వ అధికారులు, బ్యాంకు అధికారులు , మరియు సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లాలో కల్తీ నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు: కలెక్టర్



భువనగిరి :అమృత్ తెలంగాణ: జిల్లాలో కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాలు అమ్మిన, అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ మరియు ఉ ద్యానవన శాఖ అనుసంధానంతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లాలోని ఎరువుల డీలర్స్ , విత్తన డీలర్స్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ ఎక్స్టెన్షన్ అధికారులు, తో ఆయిల్ ఫామ్ సాగుపై రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కలిసి, మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాన కాలం సీజన్ ప్రారంభమవుతున్నందున అందుకు అనుకూలంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫర్టిలైజర్ షాపుల యాజమానులు షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డి ఏ పి, తదితర పురుగుల మందులు స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటైన్ చేయాలన్నారు. లేని పక్షంలో సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధరల పట్టిక, విత్తన ప్యాకెట్ల వంటి స్టాక్ వివరాలు, షాపుల ముందు బోర్డుల పై ఉంచాలన్నారు. మండల, గ్రామస్థాయిలలో ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీలు నిరంతరం నిఘా, తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై సంబంధిత మండల వ్యవసాయ అధికారికి తెలియజేసి అట్టి వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఎరువులు ,విత్తనాలు బ్లాక్ మార్కెటింగ్ చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు . మండల స్థాయిలో వ్యవసాయ అధికారులతో ఎప్పటికప్పుడు రైతులతో సమన్వయం చేసుకుంటూ విత్తనాల కొరత లేకుండా చూడాలన్నారు. జిల్లాలో విత్తనాలు, ఎరువుల కొరత లేదని అన్ని సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం మొత్తం క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న నకిలీ విత్తనాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ చర్యలు చేపట్టాలన్నారు. విత్తనాలు ఎరువులు స్టాక్ లేదన్న మాట జిల్లాలో ఎక్కడ కూడా రాకుడదన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం విత్తనాలు, ఎరువులు అధిక మోతాదులో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రభుత్వంచే గుర్తించబడిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, విక్రయ సమయంలో సంబంధిత కంపెనీ పేరుతో రసీదు తప్పనిసరిగా కొనుగోలుదారుకు అందించాలని తెలిపారు. నిబంధనలు ఉ ల్లంఘించి అధిక ధరలకు విక్రయిస్తే షాపు లైసెన్స్ లను రద్దుచేసి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు. అనంతరం పట్టణంలోని సత్యసాయి ఫర్టిలైజర్స్ షాపును తనిఖీ చేసి రైతులకు విక్రయిస్తున్న కంపెనీ విత్తనాల వివరాలు తెలుసుకున్నారు. రైతుల కోరిక మేరకు అన్ని కంపెనీల విత్తనాలు అందుబాటులో ఉంచాలని, విత్తన విక్రయ సమయంలో కొనుగోలుదారుకు తప్పనిసరిగా రసీదు అందించాలని, నకిలీ, నిషేధిత విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు విత్తన ప్యాకెట్లను భద్రపరచుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మాత్రమే విత్తనాలను విక్రయించాలని, జిల్లాలో సరిపడా విత్తనాలు అందుబాటులో ఉండేలా, ఎరువుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వంట నూనెల కొరత అధిగమించేందుకు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వంట నూనెల ఉత్పత్తిని పెంచాలనే ఉద్దేశంతో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే ఆయిల్ పామ్ సాగును ప్రోత్సాహించడానికి సబ్సిడీపై మొక్కలు, ఎరువులు, డ్రిప్ ను అందిస్తున్నది. ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహించుట కొరకు ఎకరానికి రూ.50,918/-వరకు రాయితీ ఇవ్వడం జరుగుతుంది. మొక్కలు మరియు డ్రిప్ ఇరిగేషన్ మరియు మొదటి నాలుగు సంవత్సరాలపాటు తోటల యాజమాన్యం మరియు అంతరపంటల సాగు కొరకు ఈ రాయితీ వర్తిస్తుందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 ఆయిల్ పామ్ విస్తరణ పథకం క్రింద 3500 ఎకరాలు భౌతిక లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగింది. ఈ లక్ష్యాన్ని చేరుకోడానికి ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ మరియు టి జి ఆయిల్ ఫెడ్ అధికారులు సమన్వయం తో పని చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట కు ఉ న్న ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పెద్ద ఎత్తున రైతులు ఆయిల్ పామ్ సాగు ను చేపట్టి ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు . కావున భూమి, నీటి వసతి, కరెంట్ సదుపాయం కలిగిన ప్రతి రైతు ఆయిల్ పామ్ ను సాగు చేసుకోడానికి ముందుకు వచ్చి ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిపుచ్చు కొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందవాల్సిందిగా కోరారు. వ్యవసాయ,ఉద్యాన, టి జి ఆయిల్ ఫెడ్ అధికారులు సమన్వయం తో గ్రామ ,మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి రైతులకు ఆయిల్ పామ్ పంట పై అవగాహన కల్పించాలన్నారు

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి




భువనగిరి : అమృత్ తెలంగాణ: జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. బుధవారం రోజు కలెక్టర్ ఛాంబర్ లో అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. జూన్ 2న జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, వ్యవసాయం, వైద్యారోగ్యం శాఖ ల నివేదిక వివరాలు తెలపాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ,డీఆర్డీఓ నాగిరెడ్డి, , కలెక్టరేట్ ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బొద్దింకలతో నిండిన గదిలో జాన్వీ బంధిఖానా



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో క్షణం తీరిక లేకుండా ఉంది జాన్వీ కపూర్. ఈ యంగ్ బ్యూటీ నటించిన మిలీ ఎట్టకేలకు నవంబర్ 4న పెద్ద తెరపైకి వచ్చింది. పాజిటివ్ సమీక్షలతో మిలీ బాక్సాఫీస్ వద్ద బాగానే రాణించిందని ట్రేడ్ వెల్లడించింది. మత్తుకుట్టి జేవియర్ దర్శకత్వం వహించిన ఈ సర్వైవల్-థ్రిల్లర్ లో సన్నీ కౌశల్ - మనోజ్ పహ్వా కూడా ప్రధాన పాత్రలు పోషించారు. ఇది మలయాళ భాషా చిత్రం హెలెన్ కి రీమేక్. ఈ సినిమాని జాన్వీ తండ్రి బోనీకపూర్ స్వయంగా నిర్మించడం ఆసక్తికరం. పాపా బోనీ నిర్మాతగా మొదటి సహకారం జాన్వీకి చాలా ప్రత్యేకమైనది. తన స్పెషల్ సర్వైవల్ డ్రామాను ప్రచారం చేస్తూ తాజాగా జాన్వీ చెప్పిన ఓ సంగతి యువతరంలో హాట్ టాపిగ్గా మారింది. తాను బొద్దింకలతో నిండిన గదిలో ఎందుకు బంధించబడాలనుకుంటోందో జాన్వీ ఈ ఇంటర్వ్యూలో వివరించింది. ఒకవేళ బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితే లేదా మిలీ సినిమాలో లాగా ఫ్రీజర్ లో బంధించబడితే..? ఈ రెండిటిలో ఏది బెస్ట్.. మీరైతే ఏం చేస్తారు? మీ ఫీలింగ్ ఏంటీ? అంటూ హోస్ట్ జాన్వీ కపూర్ ని సరదాగా ప్రశ్నించారు. దానికి జాన్వీ ఆసక్తికర సమాధానం ఇచ్చింది. నేను ఫ్రీజర్ లోకి తిరిగి వెళ్లలేను. నేను బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితేనే బెటర్ అని చెప్పింది. ఫ్రీజర్లో ఉండటం చాలా కష్టంగా ఉందని కూడా జాన్వీ తెలిపింది. జాన్వీ కపూర్ మిలీ కథాంశం ఆసక్తికరం. ఒక ప్రముఖ ఫాస్ట్ ఫుడ్ ఫ్రాంచైజీలో వెయిటర్ గా పనిచేసి 48 గంటలకు పైగా ఫ్రీజర్ లో బంధించబడిన ఒక అమ్మాయి కథేమిటన్నది తెరపై చూపించారు. ఈ థ్రిల్లర్ కాన్సెప్ట్ లో జాన్వీ ఎమోషనల్ పెర్ఫామెన్స్ తో కట్టి పడేసిందని క్రిటిక్స్ ప్రశంసించారు.

# ఆ రెండు విమర్శలకు ఊర్వశి గట్టి సమాధానం



కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రెండు రోజుల పాటు సందడి చేసిన ఊర్వశి రౌతేలాను ఈ రెండు విషయాల పట్ల సోషల్ మీడియాలో తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. దాంతో ఊర్వశి స్పందించింది. బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ ఏడాది ఆరంభం నుంచి దబిడి దిబిడి పాటతో తెగ వార్తల్లో నిలుస్తున్న ఈ అమ్మడు తాజాగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సందడి చేసింది. అక్కడి రెడ్ కార్పెట్‌పై హొయలు పోతూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. అంతే కాకుండా పలు ఇంటర్వ్యూలు ఇవ్వడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్‌లో ఎంతో మంది స్టార్స్ ఉండగా కేన్స్ రెడ్ కార్పెట్‌పై నడిచే అవకాశం తనకు దక్కడం పట్ల ఊర్వశి రౌతేలా చాలా సంతోషంగా ఉంది. సోషల్ మీడియాలో ఈమె కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఫోటోలు, వీడియోలు తెగ సందడి చేస్తున్నాయి. ఇదే సమయంలో ఈమె గురించి ట్రోల్స్ కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయి. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రెడ్ కార్పెట్‌పై ఊర్వశి రౌతేలా నడిచిన సందర్భంలో ధరించిన డ్రెస్ గతంలో ఐశ్వర్య రాయ్ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న సమయంలో ధరించిన డ్రెస్‌ను పోలి ఉంది అంటూ పలువురు సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ విషయంపై స్వయంగా ఊర్వశి స్పందించాల్సి వచ్చింది. అంతే కాకుండా ఊర్వశి రౌతేలా పొడవాటి డ్రెస్‌ను ధరించి వేదిక వద్ద ఫోటోలకు ఫోజ్‌లు ఇచ్చేందుకు చాలా సమయం తీసుకుంది. దాంతో మెట్ల వద్ద చాలా మంది అసౌకర్యంకు గురి అయ్యారు. ఆమె మెట్లకు అడ్డుగా ఉండటంతో పాటు, ఆమె డ్రెస్ పెద్దగా ఉండటం వల్ల ఇతర సెలబ్రిటీలు ఇబ్బంది పడ్డారు అంటూ నెటిజన్స్ అసహనం వ్యక్తం చేశారు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రెండు రోజుల పాటు సందడి చేసిన ఊర్వశి రౌతేలాను ఈ రెండు విషయాల పట్ల సోషల్ మీడియాలో తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. దాంతో ఊర్వశి స్పందించింది. తాను ఎవరినో ఫాలో కాలేదు, నాకంటూ ప్రత్యేక శైలి ఉంది, నా స్టైల్‌లో నేను కేన్స్‌లో కనిపించాను. కొందరు కావాలని నా డ్రెస్‌ను, నా స్టైల్‌ను కాపీ అంటూ ప్రచారం చేయడం చూస్తూ ఉంటే ఆశ్చర్యంగా ఉందని ఊర్వశి రౌతేలా అసహనం వ్యక్తం చేసింది. నన్ను నకిలీ అంటూ ప్రచారం చేస్తున్న వారి గురించి తెలుసు. కానీ నేను ఎప్పుడూ నకిలీ కాదు, నేను ఒరిజినల్ అంటూ ఊర్వశి చెప్పుకొచ్చింది. ఊర్వశి రౌతేలా నకిలీ అంటూ కొందరు చేస్తున్న ట్రోల్స్‌కి గట్టి సమాధానంను ఇచ్చింది. ఇదే సమయంలో మెట్లకు అడ్డుగా ఉన్నావు అంటూ చేస్తున్న విమర్శలపై కూడా ఊర్వశి రౌతేలా స్పందించింది. నా ఫోటో షూట్ కారణంగా మెట్ల దారిని బ్లాక్ చేశానంటూ కొందరు విమర్శలు చేస్తున్నారు. కానీ ముందుగానే నేను అక్కడ ఫోటోలను దిగేందుకు అనుమతి తీసుకున్నాను. కేన్స్ వేడుకలో పాల్గొన్న సమయంలో నేను అక్కడి ప్రతి రూల్ పాటించాను, అక్కడి వారి నిర్ధేశం ప్రకారం నడుచుకున్నాను. అక్కడి వారిని గౌరవిస్తూ, అక్కడ నిబంధనలను గౌరవిస్తూ నేను రెడ్ కార్పెట్ పై వాక్ చేశాను అంటూ చెప్పుకొచ్చింది. కొందరు కావాలని తనపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఊర్వశి రౌతేలా అసహనం వ్యక్తం చేసింది. ఇలాంటి ట్రోల్స్ పట్టించుకోను, మీరు నన్ను ట్రోల్ చేసినంత మాత్రాన నేను మిమ్ములను ట్రోల్ చేయడానికి డబ్బు వృద్ధా చేసుకోను అంటూ ఊర్వశి రౌతేలా గట్టి కౌంటర్ ఇచ్చింది.

# మళయాళ భామ 'కుమారి'గా వస్తుంది..!

మళయాళంలో తన నటతో మెప్పిస్తూ వస్తున్న ఐశ్వర్య లక్ష్మి ఈమధ్య తమిళ సినిమాల్లో కూడా సందడి చేస్తుంది. తెలుగులో గాడ్సే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఐశ్వర్య లక్ష్మి. రీసెంట్ గా పొన్నియిన్ సెల్వన్ 1 సినిమాతో కూడా అమ్మడు ఆకట్టుకుంది. సినిమాలో తన పోర్షన్ వరకు అదరగొట్టేసింది ఐశ్వర్య. సినిమాలే కాదు ఓటీటీ వెబ్ సీరీస్ లతో కూడా ఆడియన్స్ ని అలరిస్తుంది అమ్మడు. ఇటీవలే అమ్ము అంటూ ఓ తెలుగు వెబ్ సీరీస్ తో వచ్చిన ఐశ్వర్య లక్ష్మి ఆ సినిమాతో ప్రశంసలు అందుకుంది. ఆ మూవీ తర్వాత కొద్దిపాటి గ్యాప్ తోనే మరో మూవీతో వస్తుంది ఐశ్వర్య. ఈసారి కుమారి అంటూ ఒక మైథలాజికల్ ఫాంటసీ మూవీతో వస్తుంది. ఈ మూవీని నిర్మల్ సహదేవ్ డైరెక్ట్ చేశారు. నెట్ ఫ్లిక్స్ లో ఈ సినిమా నవంబర్ 18 శుక్రవారం రిలీజ్ అవుతుంది. అమ్ము సినిమాతో ఒక ఇంప్యాక్ట్ క్రియేట్ చేసిన ఐశ్వర్య లక్ష్మి కుమారితో కూడా అలరిస్తుందని అంటున్నారు. ఇప్పటికే నెట్ ఫ్లిక్స్ లో వస్తున్న కుమారి మూవీ టీజర్ ట్రైలర్ ఈ సీరీస్ పై ఆసక్తి కలిగించాయి. థియేటర్ లోనే వస్తేనే కాదు తమకు నచ్చిన కంటెంట్ ఎక్కడ రిలీజైనా సరే చూసేస్తున్నారు ప్రేక్షకులు. ముఖ్యంగా సినిమా టికెట్ల రేట్లు పెరగడం..




# మరోసారి బోల్డ్ గా ఒంపుల్ని ప్రదర్శించిన ఇషా



టాప్ మోడల్ కం నటి ఇషా గుప్తా పరిచయం అవసరం లేదు. గ్లామర్ షో విషయంలో హద్దులు చెరిపేసి చెలరేగడం ఈ సీనియర్ బ్యూటీ ప్రత్యేకత. ఇన్ స్టా వేదికగా ఇషాగుప్తా ఎప్పటికప్పుడు చెలరేగి అందాలు ఆరబోస్తుంది. తాజాగా ఇషా షేర్ చేసిన బోల్డ్ ఫోటోషూట్ అంతర్జాలంలో దుమారం రేపుతోంది. ఇషాజీ మరోసారి తనదైన శైలిలో చెలరేగారు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో వజ్రంలా మెరుస్తోంది. ఫ్లోర్-లాంగ్ గౌనులో త్రీక్వార్టర్ లెంగ్త్ డ్రాప్డ్ స్లీవ్ లో గ్లామర్ ని ఆవిష్కరించిన తీరు కుర్రకారుకు మైండ్ బ్లాక్ చేస్తోంది. మోడల్ కం నటి పర్యావరణవేత్త అయిన ఈషా గుప్తా నటిగా ఇప్పటికే బాలీవుడ్ లో తనదైన ముద్ర వేసింది. తిరుగులేని ఎనర్జీతో స్టైల్ ఐకాన్ గా వెలుగులు విరజిమ్ముతోంది. తన స్టైల్ పై రెగ్యులర్ అప్ డేట్ లతో ఈషా ఇప్పటికే 13 మిలియన్లకు పైగా ఇన్ స్టాగ్రామ్ ఫాలోవర్ల ఫాలోవర్ లను సంపాదించింది. ఈషా గుప్తా నిరంతర ఫ్యాషన్ సెన్స్ పై నేటితరంలో డిబేట్లు సాగుతుంటాయంటే అర్థం చేసుకోవాలి. తాను ఎంచుకున్నది ఎత్నిక్ వేర్ అయినా... ఆరు గజాల పవిట కొంగుతో చీరలో అయినా.. అందమైన గౌనులో అయినా తన డ్రెస్సింగ్ సెన్స్ నుంచి కళ్లు తిప్పుకోవడం అంత ఈజీ కాదు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో ఒంపులు రంగరించిన తీరుపై చర్చా సాగుతోంది. ఇషాజీ ఫ్యాషన్ ప్రపంచపు మహారాణి. రక రకాల ఫ్యాషన్ దుస్తులకు స్టైలింగ్ చేస్తూ మోడల్ గా అదరగొడుతుంటుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com